
SML GOVT. DEGREE COLLEGE
YEMMIGANUR KURNOOL (Dt.)
RED RIBBON
CLUB

ఈనాడు
epaper.eenadu.net

# యువత క్రమశిక్షణ కలిగి ఉండాలి

**ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే:** క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉంటే సమాజంలో గుర్తింపు వస్తుందని మహాయోగి లక్ష్మమ్మవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. కళాశాలలో విద్యార్థులకు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉంటే ఎయిడ్ వ్యాధికి దూరంగా ఉంటారన్నారు. ప్రతి విద్యార్థి గ్రామాల్లో అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ షంషాద్, హేమంత్, నాగరాజుశెట్టి, చంద్రశేఖరరావు, సుశీలమ్మ, ఫక్రున్నీసా బేగం, జయ సుశీల, తిరుమలేశు, మసూద్‌వలి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

Date : 20/02/2020 EditionName : ANDHRA PRADESH( KURNOOL, YEMMIGANUR ) PageNo : 02

# సత్ప్రవర్తనతో మెలగాలి

ఎమ్మిగనూరుటౌన్: విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని, అప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహబుబ్ బాషా సూచించారు. బుధవారం మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ ఏయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు, సత్ప్రవర్తనతో అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. విజయ మహిళా మండలి మాస్టర్ ట్రైనర్ నతానియేల్, సుధారాణి, ఐసీటీసీ కౌన్సిలర్ రామకృష్ణ హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ చర్యలు వివరించారు. సమావేశంలో కళాశాల ప్రినిపాల్ హేమంత్, నాగరాజుశెట్టి, చంద్రశేఖర్ రావు, సుశీలమ్మ, ఫక్రున్నీసాబేగం, జయసుశీల, తిరుమలేష్, మసూద్‌వలీ, హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Thu, 20 February 2020
https://epaper.sakshi.com/c/4919345